# నైపుణ్యాలను పెంపొందించేందుకే శిక్షణ



వర్క్‌షాపులో మాట్లాడుతున్న ట్రైనర్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 17: విద్యార్థుల్లో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడానికి అధ్యాపకుల శిక్షణలో భాగంగా వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు రాధిక మీనాక్షి తెలిపారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించే వర్క్‌షాపును శుక్రవారం ఆమె ప్రారంభించారు. విద్యార్థులు సమాజం ఎదుర్కొనే సమస్యలను అవకాశాలుగా మలుచుకొని వాటిని వ్యాపారాలుగా అభివృద్ధి పరుస్తూ ఉత్తమ వ్యవస్థాపకులుగా ఎదిగేట్లుగా చూడాలన్నారు. అందుకు తగిన శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులను కోరారు. ఈ వర్క్‌షాపులో జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ పద్మావతి, స్కిల్ నెట్ సంస్థ జాతీయ సలహాదారు కే.చారి తదితరులు పాల్గొన్నారు.

---



# పరుగుల రాణి.. స్వర్ణం బోణి

**ఖేలో ఇండియా పోటీలో ఇందుప్రియ ప్రతిభ**

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం హైదరాబాదులో నిర్వహించారు. 800 మీటర్ల పరుగులో పాల్గొన్న ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల క్రీడాకారిణి ఇందుప్రియ స్వర్ణ పతకం సాధించింది. 10 కా దమ్ నినాదంతో పది మంది ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసే నిమిత్తం రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. ఇందులో ఖమ్మం క్రీడాకారిణి మొదటి స్థానంలో నిలిచింది.



స్వర్ణ పతకం అందుకుంటున్న ఇందుప్రియ

## సరైన సలహాతో...

ప్లస్ 2 (ఇంటర్మీడియట్) వరకు ఖమ్మం కేంద్రీయ విద్యాలయలో చదువుకున్న ఇందుప్రియ ఈ ఏడాది ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరంలో చేరింది. స్కూల్ దశలోనే ఉత్తమ క్రీడాకారిణి, అత్యుత్తమ నడవడిక ఉన్న బాలికగా కేంద్రీయ విద్యాలయ క్రీడా విభాగం కితాబునిచ్చింది. అప్పటి వరకు ఆమె రోప్ స్కిప్పింగ్ అంశంలో జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు అందుకొంది. చదువుకు మహిళా డిగ్రీ కళాశాల, క్రీడా భవిష్యత్తు కోసం స్టేడియంలోని అథ్లెటిక్స్ శిబిరం అని కేంద్రీయ విద్యాలయ క్రీడా విభాగం సూచించింది. ఈ సలహాతో తండ్రి ఇందులో చేర్పించారు. అథ్లెటిక్స్ శిబిరంలో రాటుదేలిన ఇందుప్రియ ఖేలో ఇండియా పోటీల్లో ఏకంగా స్వర్ణం గెల్చుకొంది. ఎంతో నమ్మకంతో తమవద్దకు వచ్చిన ఇందుప్రియ విషయంలో అథ్లెటిక్స్ అకాడమి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రత్యేకంగా ఆదరిస్తున్నాయి.

# అథ్లెటిక్స్‌లో నగర క్రీడాకారిణి ప్రతిభ

ఖమ్మంస్పోర్ట్స్, మార్చి19: ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల విద్యార్థిని బి.ఇందు ప్రియ ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమె మహిళల 800 మీటర్ల పరుగు పోటీని 2:45:94 సెకెండ్‌ల్లో పూర్తి చేసి స్వర్ణ పతకం సాధించింది. ఇందు ప్రియను కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి అభినందించారు.



# అథ్లెటిక్స్‌లో ఇందుప్రియకు మొదటి బహుమతి




ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : ఖేలో ఇండియా దస్ కా దమ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బియస్సి బిజెడ్‌సి మొదటి సంవత్సరం చదువుతున్న బానోత్ ఇందుప్రియ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని గోల్కొండ అర్టిలరి సెంటర్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా దస్ కా దమ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో బానోత్ ఇందు ప్రియ ఉత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు. మొదటి స్థానాన్ని పొంది తమ కళాశాలతో పాటు జిల్లాకు పేరు తీసుకు రావడం గర్వకారణమని తెలిపారు. ఇందుప్రియను ప్రిన్సిపాల్ డా॥ పద్మావతి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# అథ్లెటిక్స్ చాంపియన్ ఇందుప్రియ

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 19 : హైదరాబాద్ గోల్కొండ ఆర్టిలరీ సెంటర్లో ఆదివారం నిర్వహించిన 'ఖేలో ఇండియా దస్ కదం' అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఇందుప్రియ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తెలిపారు. కళాశాలలో బీఎస్సీలో మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఇందుప్రియ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం కళాశాలకు, జిల్లాకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఇందుప్రియను అధ్యాపకులు అభినందించారు.



మెడల్ అందుకుంటున్న ఇందుప్రియ

ఆంధ్రప్రభ

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఇందూప్రియకు గోల్డ్ మెడల్



గోల్డ్ మెడల్ అందుకుంటున్న ఇందూప్రియ

ఖమ్మంఎడ్యుకేషన్, మార్చి 19 ( ప్రభ న్యూస్) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇందూ ప్రియకు గోల్డ్ మెడల్ లభించింది.హైదరాబాద్ గోల్కొండ ఆర్టిలరీ సెంటర్లో మార్చి 19 ఆదివారం నిర్వహించిన ఖేలో ఇండియా దస్ కదం అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బిజెడ్ సి మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న బాణోత్ ఇందుప్రియ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని పొంది గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది.తమ కళాశాలకు ఖ్యాతిని ఇనుమడింప చేసిన ఇందూ ప్రియను మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, అధ్యాపకులు అభినందించారు.

Date: 20/03/2023, Edition: Khammam, Page: 8
Source : https://epaper.prabhanews.com/



# డిగ్రీ, పీజీ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు అవకాశం

- సెమిస్టర్‌తోపాటు, ఇయర్‌వైజ్ విద్యార్థులకు కూడా..



**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాల్లో గతంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేసిన విద్యార్థులకు బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉంటే వారు ఆయా సబ్జెక్టుల పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం కల్పిస్తూ కేయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్స్ కోర్సులు, సెమిస్టర్ సిస్టమ్, ఇయర్ వైజ్‌స్కీం విద్యార్థులకు ప్రాక్టికల్స్, సెమినార్లు తదితర ఏ పరీక్షల్లోనైనా బ్యాక్ లాగ్స్ ఉన్నవారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 2022-2023, 2023-2024 విద్యాసంవత్సరాల్లో జరిగే ఆయా పరీక్షలకు బ్యాక్ లాగ్ సబ్జెక్టులకు పరీక్ష ఫీజు చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. అయితే యూనివర్సిటీలో సంబంధిత అధికారులవద్ద ఆయా విద్యార్థులు వ్యక్తిగతంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ, నాన్ ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఒక సెమిస్టర్‌కు రూ.2,000 ప్రాసెసింగ్ ఫీజు, రూ.3,000 చొప్పున ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ కోర్సులు నాన్ ప్రొఫెషనల్స్ కోర్సులకు ఇయర్ వైజ్‌స్కీం విద్యార్థులకు ప్రాసెసింగ్ ఫీజు రూ.3,000, రూ.4,000 చొప్పున ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అన్ని యూజీ, పీజీ కోర్సులు ప్రొఫెషనల్ కోర్సులకు ప్రాసెసింగ్ ఫీజు ఒక సెమిస్టర్‌కు రూ.3,000, రూ.5,000 ఒక పేపర్‌కు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పోటీ పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకోవడం ముఖ్యం

ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : పోటీ పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రముఖ వైద్యులు రావులపాటి సీతారామారావు తెలిపారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో వచ్చే ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై ఒక్కరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వైద్యులు సీతారామారావు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జివి రెడ్డి, హిందీ విభాగాధిపతి కె.పద్మారాణి, డా॥ సీతారాం, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఐక్యూఏసి రాకేష్ శ్రీరామ, అధ్యాపకులు కృష్ణవేణి పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకోవడం ముఖ్యం

ఖమ్మంఖానాపురంహవేలి మార్చి29: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై బుదవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో మహిళా డిగ్రీకళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కలిగిన ఎస్సార్ అండ్ బిజీఎస్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయమని అన్నారు.

# పోటీ పరీక్షలలో ప్రశ్నల అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం డాక్టర్ రావులపాటి సీతారామరావు



**ఖమ్మం ఎడ్యుకేషన్ (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో మహిళా డిగ్రీ కళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయు) కలిగిన ఎస్సార్ అండ్ బిజీఎస్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు, అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయమని అన్నారు. ముఖ్యఅతిథి ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. బి. వి. రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తాము చదివిన అంశాలపై స్వయంగా నోట్స్ తయారు చేసుకోవడం ద్వారా వాటిపై అవగాహన పెరుగుతుందని అన్నారు. కీ నోట్ స్పీకర్ కాకతీయ విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గం సభ్యులు మరియు ఎస్సార్ అండ్ బీజిఎన్ఆర్ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్. రావులపాటి సీతారామారావు కార్యశాల ముఖ్య ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ పోటీ పరీక్షలలో ప్రశ్నలకు జవాబులు ఇవ్వడంలో మొదట ప్రశ్నను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరించారు. అనంతరం సీతారాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంపూర్ణ రచనల ప్రతులను కళాశాల ప్రిన్సిపల్ కు మరియు రీడర్స్ క్లబ్ నిర్వాహకులకు అందించారు. కార్యశాల నిర్వహణను మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ కే. పద్మారాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఐక్యూఏసి. రాకేష్, శ్రీరామ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫాస్ట్ న్యూస్ Fast News
Main Edition Page 2 30 Mar 2023
https://epaper.fastnewstelugu.net/clip/317

# ప్రశ్నలను అర్థం చేసుకోవడం కీలకం

## డాక్టర్ రావులపాటి సీతారామరావు



**దిశ,ఖమ్మం కల్చరల్:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బహుళైచ్ఛిక ప్రశ్నలను అర్థం చేసుకోవడంపై బుధవారం ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఈకార్యశాలలో మహిళా డిగ్రీ కళాశాలతో పరస్పర అవగాహన ఒప్పందం కలిగిన ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల హిందీ విద్యార్థులు, అధ్యాపకులు సైతం పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ.. ఈకార్యశాల అంశం హిందీ విద్యార్థులకే కాక అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమైన విషయం అన్నారు. ముఖ్యఅతిథి రావులపాటి సీతారామారావు కార్యశాల ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. పోటీ పరీక్షల్లో ప్రశ్నలకు జవాబులు ఇవ్వడంలో మొదట ప్రశ్నను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరించారు. కార్యశాల నిర్వహణను మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ కే. పద్మారాణి పర్యవేక్షించారు.

# విద్యార్థులకు మొక్కలు నాటడం..

# కాలుష్యాన్ని తగ్గించడంపై అవగాహన

**నవతెలంగాణ - గాంధీచౌక్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఇకోక్లబ్ లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ, గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారధ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వర్థ్యాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ బి. బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాధిక, కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి.కృష్ణవేణి, గ్రీన్ వే నిర్వాహకులు డి.రవికుమార్ లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.

## డిగ్రీలో CSE కోర్సు

TS: ఈ ఏడాది నుంచి డిగ్రీలో కొత్తగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పేరుతో నాలుగేళ్ల ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. ఇది ఇంజినీరింగ్‌లో CSE కోర్సుతో సమానమని అధికారులు తెలిపారు. బీటెక్ సీట్లు దక్కించుకోలేని వారు, ఎంసెట్ రాయని వారు దోస్త్ ద్వారా ఇందులో అడ్మిషన్స్ పొందొచ్చన్నారు. ప్రస్తుతానికి 11 ప్రభుత్వ డిగ్రీ, అటానమస్ కాలేజీలకు 60 సీట్ల చొప్పున అనుమతి ఇచ్చామని వివరించారు.

06:00 am,12th May 2023

సూర్య
www.suryaa.com
06 Jun 2023 - Page 7

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర పై అవగాహన

-కాలుష్యాన్ని తగ్గించి,పర్యావరణాన్ని పరిరక్షించాలి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం , ఇకోక్లబ్ లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారధ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వర్ధాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని "బీట్ ద ప్లాస్టిక్" థీమ్ తో ప్రపంచ ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను నాటి, పెంచడంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టింది. దానిలో భాగంగా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ మొత్తం కలియతిరిగి పర్యాటకులు వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు మొదలైన వ్యర్థాలను ఏరి నిర్దేశిత స్థలాలకు చేర్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ బి. బాబు ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాధిక కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి,గ్రీన్ వే నిర్వాహకులు డి. రవికుమార్ లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ శ్రీ సిద్దార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం పాఠ్యాంశాలలో కానీ ప్రపంచంలో కానీ పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ అంశాన్ని ప్రతి స్థాయిలోని విద్యలో ఒక ప్రధాన అంశంగా చేర్చడం వెనక ఉద్దేశం పర్యావరణంలోని ప్రతి అంశం కాలుష్యానికి గురవడం మరియు ప్రకృతి వనరుల క్షీణత అని పేర్కొన్నారు. కనుక విద్యార్థులు విద్యార్థులు "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా చర్యలు చేపట్టాలని" ఉద్బోధించారు. .. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ వేణుమాధవ్ కళాశాల హెర్బేరియం కీపర్ శ్రీకాంత్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమష్టి బాధ్యత

**ఖమ్మం విద్యావిభాగం:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు. 20 ఏళ్ల క్రితం పాఠ్యాంశాల్లో పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. అయితే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విద్యలో ప్రధాన అంశంగా మారిందని గుర్తు చేశారు. పర్యావరణం కలుషితమవటమే దీనికి కారణమని అభిప్రాయపడ్డారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఎకో క్లబ్, అటవీశాఖ ఆధ్వర్యంలో పార్కులోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అటవీశాఖ డివిజన్ అధికారి బి.బాబు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.రాధిక, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, గ్రీన్‌వే నిర్వాహకులు రవికుమార్, సెక్షన్ ఆఫీసర్ వేణుమాధవ్, హెర్బేరియం కీపర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




కళాశాల విద్యార్థినులు, ఎకో క్లబ్ బాధ్యులు, అటవీశాఖ అధికారులతో సిద్ధార్థ విక్రమ్ సింగ్

 జనంసాక్షి మంగళవారం 06 జూన్ 2023

# ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా
# పర్యావరణ పరిరక్షణలో మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన

ఖమ్మం బ్యూరో,జూన్5(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం మరియు ఇకోక్లబ్ లు ఖమ్మం జిల్లా అటవీ శాఖ మరియు గ్రీన్ వే ఆర్గనైజేషన్ల సంయుక్త సారథ్యంలో వెలుగుమట్లలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులోని ప్లాస్టిక్ వర్థాలను ఏరి పార్కును శుభ్రపరిచారు. ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని "బీట్ ద ప్లాస్టిక్" థీమ్ తో ప్రపంచ ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను నాటి, పెంచడంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టింది. దానిలో భాగంగా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్క్ మొత్తం కలియతిరిగి పర్యాటకులు వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు మొదలైన వ్యర్థాలను ఏరి నిర్దేశిత స్థలాలకు చేర్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ , బి. బాబు ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీమతి బి. రాధిక మరియు కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణవేణి మరియు గ్రీన్ వే నిర్వాహకులు డి. రవికుమార్ లు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పాత్ర పై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం పాఠ్యాంశాలలో కానీ ప్రపంచంలో కానీ పర్యావరణ పరిరక్షణపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ అంశాన్ని ప్రతి స్థాయిలోని విద్యలో ఒక ప్రధాన అంశంగా చేర్చడం వెనక ఉద్దేశం పర్యావరణంలోని ప్రతి అంశం కాలుష్యానికి గురవడం మరియు ప్రకృతి వనరుల క్షీణత అని పేర్కొన్నారు. కనుక విద్యార్థులు విద్యార్థులు "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా చర్యలు చేపట్టాలని" ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణుమాధవ్ కళాశాల హెర్బేరియం కీపర్ శ్రీకాంత్ ఇంకా అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.










సూర్య
www.suryaa.com
12 Jun 2023 - Page 9
సోమవారం 12, జూన్ 2023

# ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో క్లైమేట్ చేంజ్ పై అంతర్జాల సదస్సు





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్ )** నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్లైమేట్ చేంజ్ పై అంతర్జాల జాతీయ సదస్సు అంతర్జాలం మాధ్యమంగా వాతావరణం లో మార్పులు మొక్కల ఇతర జీవజాతులపై వాటి ప్రభావాలు అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుండి అధ్యాపకులు విద్యార్థులు ఇతర వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి మాట్లాడుతూ నేడు ప్రజాజీవనంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్న వాతావరణం లో మార్పులు అనే అంశంపై సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సదస్సులో హర్యానాలోని అశోక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ శివాని కృష్ణ వాతావరణ పరిస్థితుల లోని మార్పులు మొక్కలు జంతువుల పరస్పర సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయో వివరించారు పుదుచ్చేరిలోని భారతీ దాసన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ముజాహిద్ మహమ్మద్ వాతావరణ లోని మార్పులు, మొక్కల పెరుగుదల పుష్ప ఉత్పత్తి మరియు పంట దిగుబడిపై చూపించే నకారాత్మక ప్రభావాలను సోదాహరణంగా వివరించారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్తగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు పి కృష్ణవేణి, వ్యాఖ్యాతగా ఆంధ్రప్రదేశ్ లోని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ చైతన్య చరకన మరియు సాంకేతిక సహాయాన్నిప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ కే పద్మారాణి వ్యవహరించారు.

# వాతావరణ మార్పులపై అంతర్జాల జాతీయ సదస్సు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వాతావరణ మార్పులపై అంతర్జాల జాతీయ సదస్సును ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు, వ్యవసాయ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జి.పద్మావతి మాట్లాడుతూ.. ప్రజా జీవనంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్న వాతావరణంలో మార్పులు అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భారతిదాస ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ ముజాహిద్ మహ్మద్, జాతీయ సమన్వయకర్త ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, ఆచార్యులు చైతన్య చరకన, కె. పద్మారాణి తదితరులు పాల్గొన్నారు.